# చంద్రగ్రహణం

నాగులారపు విజయసారధి

**"ఇంతకూ నువ్వు చేసిన మూడు ఖూనీలకు లెక్కెంతిచ్చినాడు నాగిరెడ్డి?"**

**కొడుకు వేసిన చెంపదెబ్బలాంటి ఆ ప్రశ్నకు జవాబు చెప్పలేకపోయాడు నరసింహులు.**

**అంతలో ఇంటివెనక దొడ్లోంచి తల్లి పిలుపు**

**'నాయనా సెంద్రా, దా నీళ్లు దోడినా.'**



కొన్ని సంవత్సరాల నుంచి తండ్రితో ప్రస్తావించాలనుకున్న విషయాన్ని కాసేపు వాయిదా వేయక తప్పలేదు.

తిరుపతికి పొద్దున్నే వెళ్లాలంటే తొలిజామున్నే నిద్రలేవాలి.

టౌనుకు దగ్గరగా ఉన్న పల్లెటూరే అయినా, ఆ వూరివాళ్లకు నవ్య ప్రపంచంలో కొత్త వెలుగులు ప్రసరిస్తున్న రకరకాల దీపాల గురించి తెలిసినట్టు లేదు.

అక్కడక్కడ వీధి బల్బులు లోవోల్టేజితో వెలుగుతున్నాయి. తల్లి తనకన్నా ముందే నిద్రలేచి కాచిన నీళ్లు పోసుకుని అయిదు నిముషాల్లో రెడీ అయ్యాడు చంద్ర. చిన్న బ్యాగ్‌లో ఒక జత బట్టలు, లుంగీ; లవల్, రెండు పుస్తకాలు సర్దుకున్నాడు.

యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్‌లో ఎం.ఏ పాసైనట్లు రిజల్టు తెలిసినప్పటినుంచి తిరుపతి వెళ్లి తన సర్టిఫికెట్స్ తెచ్చుకునే ఆతృతలో ఉన్నాడు.

'ఎలీశాగాన్ని రమ్మన్నా... నిన్ను బస్సెక్కిచ్చేదానికి ఒకవారగా ఒకదానిమీద ఒకటిగా వేసిన ధాన్యం మూటలమీద కూర్చుని బీడి కాలుస్తా చెప్పాడు నరసింహులు.

చేతిలోని బ్యాగ్ పక్కనే బెంచీమీద ఉంచి, గోడకు ఆనుకుని నిలబడ్డాడు చంద్ర.

కాసేపటి క్రితం ఆపిన సంభాషణ ఎలా పునఃప్రారంభించాలా అని ఆలోచిస్తున్నాడు.

'చెప్పు నాయినా! ఇంక ఈ దుర్మార్గపు పనులు మానేయ్‌వా?'

నేరుగా అడిగాడు చంద్ర.

కొన్ని క్షణాలు వారిద్దరిమధ్య మౌనం నెలకొంది.

అంతలో నరసింహులు అల్లుడు ఎలీశా ఇంట్లోకి ప్రవేశించాడు.

'పా బావా, పోదాం పా' అన్నాడు వచ్చీ రాగానే. అంతలోనే అక్కడ తండ్రీకొడుకుల మధ్య నెలకొన్న మౌనాన్ని పసిగట్టి తాను కూడా మౌనంగా బెంచీమీద కూర్చున్నాడు.

బీడీ చివరి దమ్ములాగి, దాన్ని గోడకేసి రుద్ది ఆర్పేసాడు నరసింహులు.

'నరేపా. నువ్‌పా... కాయితాలు, పుస్స కాలూ అన్నీ బద్రంగా తెచ్చుకో' అన్నాడు.

తండ్రికి ఎలా చెప్పాలా... అని చాలా కాలం నుంచి ఆలోచిస్తున్నాడు చంద్ర. ఈరోజు మరీ పట్టుదలగా ఉన్నాడు.

'చూడు నాయినా, మనకు ఎంతోకొంత భూమి ఉంది. మిద్దె ఉండిపాయ. ఒక్కడ్నే కొడుకును. ఇంగేం కావాల? మళ్లీ నువ్వట్లా నాగిరెడ్డి పంచన జేరి మనకు సంబంధం లేనోటోళ్లను పొట్టన పెట్టుకుంటాండావ్. నాకేం నచ్చులా' గత పదేండ్ల నుంచి తన తండ్రికీ, ఆ నియోజకవర్గం నాయకుడు నాగిరెడ్డితో ఏర్పడ్డ సాన్నిహిత్యం గురించీ, దాని పర్యవసానంగా తన తండ్రి ఆధ్వర్యంలో జయప్రదంగా జరిగిన మూడు హత్యల గురించి మొట్టమొదటిసారి ప్రస్తావించాడు చంద్ర. అతని మాటలు పెద్దగా ఖాతరు చేయలేదు నరసింహులు.

"ఏంల్యాపో, దాని గురించి యాలపో నీకు. నీ సదువు నువ్వు సదుక్కుంటాండు' అన్నాడు.

'నాకోసం లెక్క సంపాయిచ్చాలనేనా నువ్వు మనోళ్లతో ఖూనీలు చేయిస్తాందేది?'

– ఇప్పటివరకు మూడు సందర్భాలలో, నాగిరెడ్డి తన ప్రత్యర్థులను అంతం చేయడానికి నరసింహులును ప్రయోగించాడు. దానికి కారణం నరసింహులుకు తన మనుషులపైన ఖచ్చితమైన అధికారం ఉంది. ఆ ఊర్లో మాలోల్లందరూ అతని బంధువులే. తాను తీసుకున్న నిర్ణయాన్ని ఎప్పుడూ మీరిపోరు వాళ్లు.

...కానీ... తాను డబ్బుకోసం ఆ హత్యలు చేయించానని చంద్ర అనుకోవడం నరసింహులును కలవరపరచింది.

'నీకు తెల్దులేబ్బి... ఆ సచ్చినోటోళ్లందరూ మనోళ్లకు అన్యాయం సేసోటోళ్లే. నాగిరెడ్డి మనకు కొండ మాదిరి నిలబడన్యాడు. వేం యేసేసినామ్' సావధానంగానే వివరించాడు నరసింహులు.

'అయితే లెక్క తీసుకోలేదంటావ్?' అడిగాడు చంద్ర.

'యాడ్డి బావా, ఒక్కొక్కతూరి వకీల్కు గూడ్క మామే లెక్కిచ్చినాడు,' అందుకున్నడు ఎలీశా.

'అట్టయితే ఎందుకు చేసినట్టు?'

'ఏమో నాయనా చంద్ర, మీ యబ్బ యాన్నుంచో ఈ ఊరికొచ్చినాడు. అట్టనే ఇంగారోన్ని కుటుంబాలొచ్చి జేరుకున్నాయ్. బేల్దారా పనిజేచ్చా నెగ్గకొచ్చినాడు. యాపొద్దు ఒకరికాడ సెయ్యి సాపినోడు గాదు. నేనూ అట్టనే. మీ యబ్బిచ్చిన ఎకరాను, నాల్గెకరాలు సేసినా. మనకు కష్టం సెయ్యడమే తెల్సుగానీ కల్మషం తెల్దు. యాడన్నా మనోళ్లక్యాదన్నా అన్యాయం జరుగుతాందంటే తట్టుకోలేను. నాగిరెడ్డి మనోళ్లకు అయినోడు. అయప్ప సెప్తే సెయ్యొద్దూ?' మనసులో మాట కొడుకుతో చెప్పాడేకానీ...

ప్రతిసారి, ఎవరిని ఎందుకు లేపేయాల్నో చాలా చక్కగా వివరించేవాడు నాగి రెడ్డి. ఎప్పుడు కూడా అది నాగిరెడ్డి ప్రయోజనం కోసం జేసేదిగా అనిపించలేదు నరసింహులుకు.

అంతవరకు శ్రోతగానే ఉన్న ఎలీశా కల్పించుకున్నాడు- 'మామ సెప్పేది నిజమే బావా. నాగిరెడ్డికి మనోల్లంటే పాణం. మాలామాదిగోళ్లకోసరం అట్నే పాణమిచ్చాడు. అందుకే మీ నాయనకు ఆయప్పంటే అంత అబిమానం. గెరగిచ్చేదాటడు.'

విస్తృతంగా పుస్తకాల్ని, జీవితాన్ని చదవడం వల్లనో, లేక చాలాకాలం నుంచి ఆ విషయం గురించి తీవ్రంగా ఆలోచిస్తూండడం వల్లనో చంద్ర కూడా కూల్‌గానే రియాక్ట్ అయ్యాడు.

'చంపడం ఏ సమస్యకు పరిష్కారం కాదు. అయినా, మీరు వాళ్లని చంపినారు గదా, అట్టాంటోళ్లు ఇంగ లేరనా?'

'ఉన్నాయ్... యీళ్లు సేతికి సిక్కినారు... సంపినాము.'

'నాయినా, నీకున్న ఆవేశం, నీ జాతి పట్ల నీకున్న అభిమానం నిన్నట్లా తోసిందిగానీ... వద్దు నాయినా, ఎప్పుడో ఒకసారి మనోళ్లందర్నీ ఇబ్బందిపెట్తావ్,' బాధగా అన్నాడు చంద్ర.

'నువ్వొట్టి ఎర్రోనివిలేబ్బి. ఆమాత్రం యాసన ర్యాకుండానే మనల్ను పార్టీలోకి దించుతాడా నాగిరెడ్డి?' నమ్మకంగా అన్నాడు నరసింహులు.

'ఏందీ, నాగిరెడ్డి యాసన గురించి నాకు చెప్తాండావా? మీరు చేసే హత్యలతో అతనెంత పెద్దవాడయ్యాడో తెలుసా?' కాస్త ఆవేశంగానే అన్నాడు చంద్ర.

'అవ్‌రా... అట్టాటోడు పెద్దోడైతే మనకే మేలుగదా? నువ్వెందుకంతగా మనసు కట్టపెట్టుకుంటావ్... మాకేంగాదుపో. వేమేమన్నా యామారతామనా నీ కలవరం?' చిన్నగా నవ్వుతూ అన్నాడు నరసింహులు.

నేను ఆలోచిస్తావుండేది మీకేమో అయితాదని గాదు. మన జాతికేమైతాదోనని. జరిగినన్నాళ్లు జరుగుతాది. మనం కష్టంలో ఉన్నప్పుడు మీ నాగిరెడ్డి మనల్నిట్టే ఆదరిస్తాడా? ఈలోపల మనమెంతమందికి శత్రువులమయితాండాం. ఒక్కొక్కరు ఒక్కోరకంగా మనల్ని ఉపయోగించుకుంటా ఉండారు... కానీ, ఒక్కమెట్టు పైకి బో చూస్తాం, ఓర్చుకుంటారేమో' మనసులో మాట చెప్పాడు చంద్ర.

నరసింహులు ఏదో అనబోయేలోప

హులు చెంతకు చేరాడు.

'ఏంది మామా? సానా దీర్ఘంగా ఆలోసన సేచ్చుండావ్?'


'పొద్దన అబ్బి అన్నె మాటలె మెదల్తాండాయ్‌రా, నాగిరెడ్డికి మనమీద సానా అబిమానంరా...'

'అవ్ మామ, మనకర్థమైనంత సెంద్రకు అర్థంగావద్దూ...'

'అదేరా నా దిగులు. ఈ పల్లెకొంపల్లో ఉండి కష్టమూ, నష్టమూ మనకర్థమయితాదిగానీ, సదుక్కునే పిల్లోడు, వానికే మర్థయితాది. నాగిరెడ్డి కోసరం మనం అందరికీ సెడ్డయితాండామని అనుకుంటాండాడు సెంద్ర. అసల్కు నాగిరెడ్డే మనగురించి సానామందికి సెడ్డయినాడ్రా. అదినాకు దెల్సు...' అన్నాడు నరసింహులు మెల్లగా... దిగులుగా.

'సర్లే మామ. నువ్వేం సింతన సెయ్యగాకు. సెంద్ర వచ్చినాంక అంత యివరంగా నేను సెప్తాలే' భరోసా ఇచ్చాడు ఎలీశా.

'అదిగాదుబ్బి. గొంతు కోసుకున్నా గారదిద్యంటే ఎట్ల. ఇంతమంది ఉండారు. ఎవరన్నా మనల్ను మానంగా సూసినారా? మాట్లాన్యారా? నాగిరెడ్డి న దుక్కున్నోడు. లొక్క



అతనిలో అంతవరకు కనిపించిన హుందాతనం ఇప్పుడులేదు. కేవలం ప్రాణాల్ని కాపాడుకునే తాపత్రయం అగుపిస్తూంది. పరుగు అలవాటు లేకపోవడం వలన గుండెల్లోంచి బుస క్షణక్షణం ఎక్కువవుతూంది. ఒక కాలు గోడకావతలికి వేసాడుగానీ... అంతలోనే ఒక వేటకొడవలి వేటు అతని రెండో కాలిపై పడింది. అటువైపుకు జారి పడిపోతున్నవాడిని, దెబ్బ తిన్న కాలునే పట్టుకుని ఇటువైపుకీడ్చారు. క్షణం ఆలస్యం చెయ్యకుండా ఒకడు గుండెల్లో బాకుతో పొడిస్తే, మరొకడు తలమీద కాలుపెట్టి అదిమి, మెడపై నరికాడు.

సంపాయిచ్చుకోవాలంటే ఎన్ని దావల్లేవు.' నరసింహులు మాటలో బాధ ధ్వనించింది.

వాళ్ల మాటల్లో ఉండగనే, ఆ ఇంట్లోకి నాగిరెడ్డి ప్రవేశించాడు.

'ఏం నరసింహులు! ఏందో గుడ్డి దీపం కింద కూర్చోని అంతర్జాతీయ రాజకీయాలు మాట్లాడుకుంటాండారే?' అన్నాడు.

నాగిరెడ్డి మాటలు వినగానే ఆ ఇంట్లో ఉన్నవాళ్లందరూ ఒక్కసారిగా లేచి నిలబడ్డారు. వాళ్లని కూర్చోమని చేత్తో సైగ చేసాడు. తానూ చావమీద కూలబడ్డాడు. జేబులో సిగరెట్టు తీసి వెలిగించి, గుండెలనిండా పొగపీల్చాడు-

'సరే, ఇంతకు ఏం ఆలోచించినాడు?' అడిగాడు.

అందరూ ఒక్కసారిగా నరసింహులు వైపు చూశారు.

'రాఘవరెడ్డిని బేయడం... అంత అవసరమంటావా?' మెల్లగా అడిగాడు నర సింహులు.

తమ పదేండ్ల పరిచయంలో అలాంటి సంశయం నరసింహులు నుంచి నాగిరెడ్డికి ఎప్పుడూ ఎదురుకాలేదు.

నాగిరెడ్డి వెంట వచ్చిన ఓబులరెడ్డి అసహనంగా కదిలాడు.

'ఏందిబ్బా, ఎనకాడ్తాండావే,' అన్నాడు వెటకారంగా నరసింహులునుద్దేశించి. నరసింహులు ఓబులరెడ్డి వైపు తీక్షణంగా చూశాడు.

ఆ చూపు అక్కడి వాతావరణాన్ని కాసేపు గంభీరంగా మార్చింది.

ఓబులరెడ్డి కూడ నాగిరెడ్డి దళపతుల్లో ఒకడు. కొద్దికాలం నుంచి నరసింహులంటే... అతను ఎందుకో సహించలేకపోతున్నాడు.

బహుశా నాగిరెడ్డి వర్గంలో రోజురోజుకు నరసింహులుకు పెరుగుతున్న గౌరవమే కారణం కావచ్చు.

వాతావరణాన్ని సులువు చేస్తూ నాగిరెడ్డే అందుకున్నాడు.

'అంతమటుకు ఆలోచన చెయ్యకుండానే చెప్పింటానా నరసింహులు? రాఘవ రెడ్డికి చెప్పిచూసినా. ఇనలా. యాడబడితే ఆడ బంజరు స్థలాలు ఆక్రమించుకున్నాడు. అతనొక్కడూ పోతే, కనీసం కొన్ని వేలమందికి, మీ మాలోల్లకు ఇండ్లస్థలాలిప్పియ్యొచ్చు.'

'ఆడి సాదీనంలో ఉండే సలం కోసం పాకులాడేకంటే, మనం ఇంగొకసాట సాదిచ్చుకోలేమా?' మనసులో మాట సంశయంగానే అడిగాడు ఎలీశా? కాసేపు నిశ్శబ్దం...

'వాస్తవంగా ఆ స్థలాలన్నీ బంజరే. తనకున్న ధనబలం, కండబలంతో ఆక్రమించుకున్నాడు రాఘవరెడ్డి. చూడనట్టు ఉన్నమంటే మనం వాడి అక్రమాల్ని ఒప్పుకున్నెట్టే. అదే వాన్ని లేపేస్తే స్థలమూ దక్కుతాది. వాడి అక్రమాలకు అంతం అయితాది. తెలిసీ తెలక మాట్లాడి మీ వాళ్లకు జరిగే మేలు భంగం చేయకండి" అంటూ నాగిరెడ్డి, నరసింహులు నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నట్టు మొహం పెట్టాడు.

'ఏమో నాగిరెడ్డి, నీ మాటెప్పుడు కాదండ్లా్య. ఇదే ఆకరుది. అదీ మావాళ్లకు మేలంటాండావ్ గాబట్టి' చెప్పాడు నరసింహులు.

'నాకు తెల్సు నరసింహులు. నీలో నిజాయితీ ఉండాది. నమ్ముకున్నవాళ్ల కోసం, నమ్ముకున్నె ఆదర్శంకోసం, ఎనకాడేవానివి కాదు. ఇంతకూ ఎప్పుడు సేయాలనుకున్న్యావ్?' సిగరెట్టు చివరి దమ్ములాగుతూ అడిగాడు నాగిరెడ్డి.

'రెండుమూడు దినాల్లో' భరోసా ఇచ్చాడు నరసింహులు.

నాగిరెడ్డిని అతని వెంట వచ్చినవాళ్లని సాగనంపడానికి జీపు దగ్గరకొచ్చారు నరసింహులు, అతని మనుషులు.

దుమ్ము లేపుకుంటూ బయలుదేరింది జీపు.

దానివెంటే మరో ఎస్కార్టు వాహనం.

** ** **

రెండురోజుల తరువాత మిట్టమధ్యాహ్నం, టౌనులో, మెయిన్‌రోడ్డులో ఒక షాపు దగ్గర జీపు ఆపుకుని, నిలబడి ఎవరితోనో మాట్లాడుతున్నాడు రాఘవరెడ్డి.

పెద్దలు మిగిల్చిన ఆస్తిని అయిదింతలు చేసాడతను. దొరికిన భూములను దొరికినట్లే ఆక్రమించాడు. టౌనులో వ్యాపారులకు అప్పులిచ్చి వడ్డీలు రాబడుతూంటాడు. రోజుకు కొన్నివేల రూపాయలు వడ్డీరూపంలో వస్తూంది.

హైదరాబాద్ స్థాయిలో మంత్రులతోనూ, అధికారులతోనూ మంచి పరిచయాలున్నాయ్. రాజకీయాలవట్ల మొన్నటివరకు ఆసక్తిలేదుగానీ, ప్రతి ఎలక్షన్లకు అతను ఎమ్మెల్యేగా పోటీచేస్తాడని ప్రచారం జరుగుతుంది. పోటీ చేయాలని ఆశ ఉన్నవాళ్లు, నెగ్గే అవకాశం ఉన్నవాళ్లు అతను పెట్టే షరతులకు ఒగ్గుతారు. అతని అజమాయిషీ కింద ఉండే పల్లెల్లో పంచడానికి డబ్బుకూడ ముట్టచెబుతారు. ఈ ఏడు వచ్చే ఎన్నికల్లో రాఘవరెడ్డి తప్పకుండా పోటీచేస్తాడని అందరూ ఊహించారు. దానికనుగుణంగానే అతను కూడ నియోజకవర్గంలో చాలామటుకు తన బంధువులను, వ్యాపారస్థులను, కాంట్రాక్టర్లను, ప్రత్యేకించి కొన్ని కార్మిక సంఘాలను ఏదో ఒకరకంగా ఆకట్టుకున్నాడు. తను ఉండేది పల్లెలోనైనా, ఉదయం నుంచి సాయంత్రం వరకు టౌనులోనే గడుపుతాడు.

రోజురోజుకు రాఘవరెడ్డికి నియోజకవర్గంపై పెరుగుతూన్న పట్టు నాగిరెడ్డిని కలవరపరుస్తూంది.

దానికి కారణం- ఈసారి ఎన్నికల్లో ఎలాగైనా తను గెలవాలి. కానీ అతన్ని అధిగమించడం సులభంగా లేదు. అతన్ని అంతం చేయడం, సమస్యకు సులభమైన పరిష్కారం. ఆ పనికి తగినవాడు నర సింహులే.

తెల్లటి విలువైన ఖద్దరు పంచె, ఖద్దరు చొక్కా. ఎత్తైన విగ్రహం, చందనఛాయ, ముఖంలో గాంభీర్యం వొలికించాలని ఉద్దేశపూర్వకంగా మెలివేసిన మీసం- ఈ లక్షణాలతో రాఘవరెడ్డి, చూడటానికి చాలా హుందాగా ఉంటాడు.

ఎవరితోనో మాట్లాడుతూన్న రాఘవరెడ్డి అలవాటుగా మధ్యమధ్యలో మీసం కొసని మెలివేస్తూన్నాడు.

భోజన సమయం గాబట్టి చాలా అంగళ్లు మూతవేసి ఉన్నారు. కొన్ని గజాల దూరంలో ఆపి ఉన్న జీపు దగ్గర అతని మనుషులు గన్‌మ్యాన్ నించుని మాట్లాడుకుంటున్నారు.

ఉన్నట్లుండి వారి మధ్యన భయంకరమైన శబ్దం చేస్తూ పేలిన బాంబు, ఆ ప్రాంతాన్నంతా పొగతో నింపింది. దాని వెనకే మరొకటి.

ఆ రోడ్డులో వెళుతూన్న కొద్దిమంది జనం పరుగులెత్తారు.

రాఘవరెడ్డి మనుషులు అప్పటికే చెల్లాచెదురైపోయారు.

అంతవరకు ఎక్కడ ఉన్నరో- నరసింహులు మనుషులు తెరపైకొచ్చారు.

రాఘవరెడ్డి ఒక్కక్షణం తేరిపార జూసి, పరిస్థితి తీవ్రతను అవగతం చేసుకుని పంచె పైకెత్తి పరుగెత్తాడు. అడ్డంగా ఉన్న రెండు సేటికాల్వలను ఎగిరి, ఆ పక్కనే ఉన్న ప్రహరీగోడను ఎక్కి దాటుకోవాలనే ప్రయత్నం చేస్తూన్నాడు. అతనిలో అంతవరకు కనిపించిన హుందాతనం ఇప్పుడులేదు. కేవలం ప్రాణాల్ని కాపాడుకునే తాపత్రయం అగుపిస్తూంది. పరుగు అలవాటు లేకపోవడం వలన గుండెల్లోంచి బుస క్షణ క్షణం ఎక్కువవుతూంది. ఒక కాలు గోడకావతలికి వేసాడుగానీ...అంతలోనే ఒక వేట కొడవలి వేటు అతని రెండో కాలిపై పడింది. అటువైపుకు జారి పడిపోతున్నవాడిని, దెబ్బతిన్న కాలునే వట్టుకుని ఇటువైపుకీడ్చారు. క్షణం ఆలస్యం చెయ్యకుండా ఒకడు గుండెల్లో బాకుతో పొడిస్తే, మరొకడు తలమీద కాలుపెట్టి అదిమి, మెడపై నరికాడు.

రాఘవరెడ్డి బుస ఆగిపోయింది.

** ** **

ఊరు ఊరంతా రెండ్రోజులు ఉడికిపోయింది.

రాఘవరెడ్డిని నరికిన నరసింహులు మనుషులు పరారయ్యారు.

నాగిరెడ్డి అంతకు రెండ్రోజులు ముందే ఎటో పోయాడు.

'నరసింహులూ, ఆయప్ప మనుషులు అందరూ అబ్స్కాండు అయినారంటనే?'

'ల్యాకపోతే రొమ్మిడ్సుకోని తిరుగుతారా? ఎట్టనా ఆనా కొడుకుల్ది జాచ్చయింది లేబ్బా. అన్యాయంగా రాఘువరెడ్డిని పొట్టన బెట్టుకున్నారు.'

'ఏమన్నాగానీ, నర్సిమ్ములు తెగింపే తెగింపు. రాఘువరెడ్డిని ఎంత అలకాంగా ఎత్తేసినాడు. గుంటపల్లె మాలోల్ల ఏటుపడ్తే మళ్లీ బతికేదానికేనా?'

ఏ టీబంకు దగ్గర విన్నా ఇలాంటి సంభాషణే సాగుతూంది. మొత్తానికి ఈ సంఘటన ద్వారా నాగిరెడ్డి వర్గంలో నర సింహులుకు పెద్దపీటవేసే అవకాశాలు ఉన్నాయి.

ఒక్క ఓబులరెడ్డి తప్ప, నాగిరెడ్డి ముఖ్య అనుచరులందరూ పరారీలో ఉన్నారు.

కొంతకాలం నుంచి అవలంబిస్తున్న మధ్యస్త వైఖరి, ఓబులరెడ్డిని పరారీ కావలసిన అగత్యం నుంచి తప్పించింది.

రాఘవరెడ్డి చావు నాగిరెడ్డి వర్గానికి పలురకాలుగా ప్రయోజనకరమే అయినప్పటికి, నరసింహులు విజయం ఓబులరెడ్డికి మింగుడుపడలేదు. ఒక అర్థంలేని ఆందోళన అతన్ని వెంటాడుతూంది.

'నరసింహులు సాహసానికీ, అతని చదువుకున్న కొడుకు చంద్ర తెలివితేటలు జత అయితే...'

చాలా అసహనానికి లోనౌతున్నాడు ఓబులరెడ్డి.

** ** **

హత్య జరిగిన మూడవరోజు ఉదయం చంద్ర తిరుపతి నుంచి వచ్చిన బస్ దిగాడు. టౌను నుంచి మరో మఫ్‌సిల్ బస్‌లో ఇరవై నిముషాలు ప్రయాణిస్తే తన ఊరు చేరుకోవచ్చు.

బస్ కోసం ఎదురుచూస్తూ నిలబడ్డాడు.



ఇంతలో ఒక జీవు వేగంగా వచ్చి ఆగింది.

ఒక్క ఉదుటున అందులోంచి దూకినవారు చంద్రను సమీపించారు.

చంద్ర నిశ్చలంగా నిలబడి ఉండడం, పరుగెత్తే ప్రయత్నం చేయకపోవడం- వాళ్లకు ఒక్క క్షణం ఏమీ అర్థం కాలేదు.

అంతలోనే ఒక పిడిబాకు చంద్ర మెడ కిందిభాగాన దిగింది.

శరీరానికి కల్గిన బాధకంటే చంద్ర గుండెల్లో ఎక్కువ బాధ రగిలింది.

మరో దెబ్బకు చంద్ర కుప్పకూలిపోయాడు.

అతని ప్యాంటు, షర్టు రక్తసిక్తమయ్యాయి.

** ** **

పరారీలో ఉన్న నరసింహులు, అతని మనుషులు దాక్కున్న ఆ ఊరు టౌనుకు ఇరవై కిలోమీటర్ల దూరాన ఉంది. ముందుగా అనుకున్నట్లే నాగిరెడ్డి కూడా అక్కడికి చేరుకున్నాడు. అసలు ఊరుకు మూడు ఫర్లాంగుల దూరంలో ఉన్న ఆ మాలిండ్లలో చంద్ర మరణ వార్త అప్పుడే చేరింది.

ఊరంతా విషాదఛాయలు అలుముకున్నాయి.

నరసింహులు కళ్ళలో నీటి పొర. అస్పష్టంగా చంద్ర రూపం మెదలుతూంది. తనకు నీతిని, జాగ నర్తను బోధించిన తన కొడుకును నల్లటి మేఘం కప్పేసినట్లు, రాహువు మింగేసినట్లు అనిపించింది.

గుండెల్లో బాధ క్షణక్షణానికి ఎక్కువవుతూంది. ఆ బాధనార్పడానికా అన్నట్లు కన్నీటిబొట్లు జలజలా రాలాయి.

నులకమంచం మీద రెండు చేతులూ కట్టుకుని కూర్చున్న నాగిరెడ్డి, నరసింహులును చూడలేక తలదించుకున్నాడు.

కాసేపటికి నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ, 'ఇంతకూ ఏ ఊరోళ్లంట చేసింది' అడిగాడు.

'రాఘవరెడ్డి వాళ్ల ఊరోళ్లంట' చెప్పాడు ఎలీశా.

నరసింహులు మెల్లగా తల ఎత్తాడు.

'సెప్పినాడ్రా. నా కన్నతండ్రి ముందే సెప్పినాడు. యాల నాయినా నీకీ దౌర్భాగ్యప్పని అని సెప్పినాడ్రా. ఇనకపోతి. నన్నేసిన్యా సంతోషంగా సచ్చిందు. నా కొడుకు సదుక్కున్నోడు. మనోళ్లకు సాయంగా ఉంటా దనున్న్యా, జాతికి ఎలుగైతాడనుకున్న్యా. ఏందిరా ఇట్ట జరిగింది?' నరసింహులు ఒక్కొక్కమాట అక్కడి వాళ్ల గుండెల్లోకి అగ్నికణికల్లా దూసుకుపోతున్నాయి.

'మామా! ఇప్పుడు మొదలైంది మామ అస్సలు పార్టీ. ఆలోసన సెయ్యి. ఒక్కొక్క నా కొడుకుని నరికి గుర్తులు తెలకుండా సేస్తాం' ఆవేశంతో ఊగిపోయాడు ఎలీశా. అక్కడున్న వాళ్లందరూ అట్లే ఊగిపోయారు.

'ఎవర్నిరా సంపాల్సింది? యాల సంపాలా? వాళ్లూ మనమూద్రే. ఒకడు సారాయికి, ఒకడు లెక్కకు, ఇంగొకడు వాళ్ల సూపిచ్చే అభిమానానికి దాసోకవై నచ్చాండారు. మనం సేసిన మూర్ఖపు నా కొడుకు పనికి, మనకందరికీ ఎలుగునిస్తాడనుకున్నె. సందమామను పోగొట్టుకున్నాం కదుబ్బీ' వెక్కి వెక్కి ఏడుస్తూ చెబుతున్నాడు నరసింహులు.

కాసేపు నిశ్శబ్దం నెలకొనింది.

ఇంతలో... నాగిరెడ్డికి ఎప్పటికప్పుడు సమాచారాన్నందించే హుస్సేను అక్కడికి చేరుకున్నాడు.

'ఇంతకు చంద్ర తిరుపతి నుంచి వస్తున్న విషయం వాళ్లకెట్లా తెలిసింది' మెల్లగా అడిగాడు నాగిరెడ్డి.

'మన ఓబులరెడ్డిగాడే వాళ్లకు ఫోన్ జేసి ఇన్ఫర్మేషన్ ఇచ్చినాడంట! తను తెలుసుకున్న విషయాన్ని ఆతృతగా చెప్పాడు హుస్సేను.

నరసింహులు- నమ్మకానికి, విశ్వాసానికి, ఆదర్శానికి నిలువెత్తు విగ్రహంగా తోచాడు నాగిరెడ్డికి.

అతని కళ్లలోకి సూటిగా చూడలేక తలతిప్పుకున్నాడు.

ఇంతలో ఏదో అలికిడి వినిపించింది.

తెలియనంతవరకు దాక్కోవలసిందేగానీ, పోలీసులు ఎదురైతే ఎదురు మాట్లాడకుండా లొంగిపోవడం వారికి అలవాటే.

నాగిరెడ్డి, నరసింహులుతోబాటు అక్కడున్న పదిమందిని జీపు ఎక్కించారు పోలీసులు.

ఇరవై నిముషాల ప్రయాణం తరువాత జీపు టౌను చేరుకుంది.

కుడివైపున కూర్చున్న నరసింహులుకు బస్టాండ్ దగ్గర, రోడ్డుకావతలి వైపున ట్రాక్టర్‌లో గుండెలు బాదుకుంటూ ఏడుస్తున్న తన భార్య అగుపించింది. అదే ట్రాక్టర్‌లో తన వరాల కొడుకు తన జాతికి జాబిలి అవుతాడనుకున్న చంద్ర నిర్జీవమై, శవమై పోస్టుమార్టంకు పయనమౌతున్నాడని అర్థమయింది.


**రూ. 8,50,000 విలువైన బహుమతులు గెలుచుకోండి**

*No Entry Fee*

మొదటి బహుమతి : యమహ మోటార్ సైకిల్ లేదా కలర్ టీ.వి.
కన్సొలేషన్ బహుమతులు టూ ఇన్ వన్ ట్రాన్సిస్టర్ ఫోటోగ్రాఫిక్ కెమెరా, రిస్ట్‌వాచ్ (ఎం.వి అండ్.హెచ్.పి స్కీం క్రింద)

| | | |
|---|---|---|
| 5 | 10 | 9 |
| 12 | 8 | 4 |
| 7 | 6 | 11 |

ఒక పోస్టు కార్డు పైన పెర్కొన్న నమూన ప్రకారం లోమ్మిది ఖాళీ స్కేర్‌లను గీచి 5 నుండి 13 వరకు అంకెలను ఉపయోగిస్తూ నిలువుగా, అడ్డంగాను, మూలల నుండి మొత్తం ఎటు కూడినా 27 వచ్చే విధంగా వ్రాయాలి. ఒక అంకెను ఒక సారి మాత్రమే ఉపయోగించాలి. మీ మీ ఎంట్రీలను 10 రోజులోగా పోస్టుకార్డుపై ఆర్డినరి మెయిల్ లో పంపండి. అందిన మొదటి 20 ఎంట్రీలకు మిక్సర్-కమ్-గ్రైండర్ ఉచితంగా ఇవ్వబడుతుంది. అడ్రసు :

| | | |
|---|---|---|
| 6 | | |
| | 9 | |
| | | 12 |

**BALAJI ENTERPRISES (V) Temple Road, Post Barari - 812 003. (Bhagalpur)**